




## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
# నూతన రేషన్ కార్డుల పంపిణీ

ఎల్లారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నూతన రేషన్‌కార్డులను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పంపిణీ చేయనున్నట్లు ఆర్డీవో పార్థ సింహారెడ్డి గురువారం తెలిపారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి మండలాలకు సంబంధించిన లబ్ధిదారులు హాజరు కావాలని తెలిపారు ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరు కానున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

## పేదల దృష్టిలో..
# ప్రభుత్వ ఆస్పత్రి ఓ దేవాలయం

- రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం

బాన్సువాడ టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల దృష్టిలో ప్రభుత్వ ఆస్పత్రి ఓ దేవాలయం వంటిదని, అందులో పనిచేసే వైద్యులు దేవుళ్లతో సమానంగా చూస్తారని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మాతాశిశు సంరక్షణ ఆస్పత్రిని ఆయన పరిశీలించారు. వార్డుల్లో తిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాన్సువాడలో 1997 సంవత్సరంలో 100 పడకల ఆస్పత్రి, ఆ తర్వాత అవసరాల నిమిత్తం మాతాశిశు సంరక్షణ ఆస్పత్రి కూడా నిర్మించడం జరిగిందన్నారు. మాతాశిశు ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు వచ్చిందని, అవార్డులు సైతం దక్కాయన్నారు. బాన్సువాడ ప్రభుత్వాస్పత్రికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రోగుల కష్టాలను దూరం చేయాల్సింది వైద్యులేనన్నారు. బాన్సువాడ ఆస్పత్రికి అంబులెన్స్ బెడద ఉందని కమిటీ సభ్యులు పోచారం దృష్టికి తీసుకరావడంతో అంబులెన్స్ తెప్పించుకుందాం ఆయన అన్నారు. అంతేకాకుండా ఆస్పత్రి బయట ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయని పలువురు పోచారం దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే బాన్సువాడ సీఐ అశోక్‌ను పిలిపించి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించడంతో పాటు ఆస్పత్రి ప్రాంగణంలో ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మీ, అడ్వైజరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## ప్రైవేటు ఆస్పత్రులను
# తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

బాన్సువాడ టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేటు ఆస్పత్రులను డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.దివ్య తనిఖీ చేశారు. తాడ్కోల్ రోడ్డులో గల ధన్వంతరి దవాఖానాలో రికార్డులను పరిశీలించారు.



- మండల, జిల్లా పరిషత్‌లతో పాటు జీపీల ఎన్నికలకు ఏర్పాట్లు
- పార్టీ గుర్తుపై వెళ్లేందుకు ప్రభుత్వం మొగ్గు
- ఎన్నికల నిర్వహణ కోసం అధికార యంత్రాంగం సిద్ధం
- పెరిగిన మూడు జడ్పీ స్థానాలు.. తగ్గిన నాలుగు ఎంపీటీసీ స్థానాలు
- జిల్లా వ్యాప్తంగా 233 ఎంపీటీసీ స్థానాలు
- ఎన్నికలపై త్వరలో స్పష్టత
- పల్లెల్లో వేడెక్కుతున్న రాజకీయం

# మొదట.. పరిషత్ ఎన్నికలేనా?

కామారెడ్డి, జూలై 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మళ్లీ ఎన్నికల సందడి మొదలుకానుంది. మొదటి నుంచి గ్రామ పంచాయతీల ఎన్నికలే జరుగుతాయని ప్రచారం జరిగినప్పటికీ ప్రభుత్వం పార్టీ గుర్తులపైనే ఎన్నికలకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను మొదట నిర్వహించేందుకే ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికలపై సుదూరంగా ఏర్పాట్లు చేస్తు వచ్చినప్పటికీ తాజాగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు ప్రారంభించింది. రెండ్రోజుల క్రితం మండల, జిల్లా పరిషత్ స్థానాలను ప్రభుత్వం ఖరారు చేస్తు ప్రకటించింది. జిల్లా, మండల పరిషత్‌ల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాదిన్నర కావస్తుండగా ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అయితే ఈ ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్‌ల ప్రక్రియ పూర్తవగానే షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఆశావహులు పోటీగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రజల్లోకి వెళ్లడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంటుంది.

### పెరిగిన జడ్పీటీసీ స్థానాలు.. తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

గతంలో జిల్లాలో 25 మండలాల్లో కలిపి 237 ఎంపీటీసీ స్థానాలు ఉండేవి. బిచ్కుంద మున్సిపాలిటీగా మారడంతో దాని పరిధిలోని నాలుగు ఎంపీటీసీ స్థానా లు తగ్గిపోయాయి. దీంతో ఎంపీటీసీ స్థానాల సంఖ్య 237కు తగ్గింది. జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం సైతం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ జీవో జారీ చేసింది. అయితే కామారెడ్డి కొత్త జిల్లాగా ఏర్పడినప్పుడు మొత్తం 22 మండలాలు ఉండేవి. ఆ తర్వాత కొత్తగా డోంగ్లి, మహమ్మద్‌నగర్, పాల్వంచ మూడు మండలాలు ఏర్పడ్డాయి. జడ్పీటీసీ స్థానాలు 25కు చేరాయి. కొత్తగా ఏర్పడిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు అనుగుణంగానే ప్రభుత్వం పరిషత్ ఎన్నికలను నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

### మండలాల వారీగా ఎంపీటీసీల సంఖ్య ఇలా..

జిల్లాలోని 25 మండలాల పరిధిలో మొత్తం 233 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో 22 మండలాల పరిధిలో 236 ఎంపీటీసీ స్థానాలు ఉండేవి. ఇటీవల ఎంపీటీసీ స్థానాల విభజన కోసం ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో జిల్లాలో ఒక ఎంపీటీసీ స్థానం పెరిగింది. ఇదే సమయంలో బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడడంతో ఆ మండలంలోని నాలుగు ఎంపీటీసీ స్థానాలను తొలగించారు. మండలాల వారీగా బీబీపేటలో 8, దోమకొండలో 9 ఎంపీటీసీ స్థానాలు, మాచారెడ్డిలో 7, పల్వంచలో 6, రామారెడ్డిలో 10, నిజాంసాగర్‌లో 5, మహ్మద్‌నగర్‌లో 5, పెద్దకొడప్‌గల్‌లో 7, మద్నూర్‌లో 12, డోంగ్లిలో 5, బాన్సువాడలో 11, భిక్కనూరులో 14, బిచ్కుందలో 10, బీర్కూర్‌లో 7, గాంధారిలో 15, జుక్కల్‌లో 14, రామారెడ్డిలో 6, లింగంపేటలో 14, నాగిరెడ్డిపేటలో 10, నస్రూల్లాబాద్‌లో 8, పిట్లంలో 13, రాజంపేటలో 8, సదాశివనగర్‌లో 12, తాడ్వాయిలో 09, ఎల్లారెడ్డిలో 8 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

### పరిషత్ ఏర్పాట్లు ముమ్మరం

మండల పరిషత్ ప్రాదేశిక స్థానాలకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గతంతో జిల్లా, మండల పరిషత్ ఎన్నికల కోసం 1294 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అవే పోలింగ్ కేంద్రాలు మరోసారి గుర్తించే పనిలో పడ్డారు. 500 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 5 గురు, 700 మంది ఓటర్లు ఉన్న పీఎస్‌లో 6 గురు సిబ్బందితో ఎన్నికల నిర్వహణ చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణతో పాటు ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయనున్నారు. ఇప్పటికే ఎంపీటీసీ

( మిగతా 8వ పేజీలో )



భిక్కనూరు కస్తూర్బా పాఠశాలలో సభ్యత్వం తీసుకుంటున్న దృశ్యం

## కస్తూర్బా ఉపాధ్యాయుల
# సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

భిక్కనూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో గల కేజీబీవీ పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేజీబీవీల్లో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైంస్కేల్, కేర్ టేకర్ నియామకాలు, సమ్మె కాలానికి వేతనం, వ్యాయామ ఉపాధ్యాయులకు సీఆర్టీ ఉపాధ్యాయులతో సమానంగా వేతనం, ఆర్థికేతర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్ని సమస్యలను పీఆర్‌టీయూ ద్వారానే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుషాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి హరిప్రియ, పీఆర్‌టీయూ మండల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతిలో రైతుల
# సమస్యలు పరిష్కరించాలి

రామారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రైతులు వివిధ సమస్యల మీద చర్చించి తహసీల్దార్ ఉమలతకు గురువారం సమస్యలతో వినతి పత్రాన్ని అందజే శారు. ముఖ్యంగా అన్నారం గ్రామ పరిధిలో తాతల కాలం ఉన్న వ్యవసాయ భూమి ఫారెస్టు అని చూపిస్తూ ఆన్‌లైన్ నుంచి తొలగించారు. ఈ భూమిలో దళితులు, గిరిజనులు చా లా రోజుల నుంచి మాకు న్యాయం చేయాలని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గోకుల్ తండా పరిధిలో ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ చేయకుండా వదిలేశారు. ఆ భూములను వెంటనే సర్వే నిర్వహించి లబ్ధిదారులకు కొత్త పాస్‌బుక్ ఇవ్వాలని రైతు డిమాండ్ చేస్తున్నారు.



వజ్జేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఇందిరమ్మ ఇళ్లను
# త్వరగా పూర్తి చేసుకోవాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సదాశివనగర్, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ గృహాలు మంజూరైనా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని వజ్జేపల్లి, పద్మాజీవాడి, సదాశివనగర్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వజ్జెపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 108 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 28 మాత్రమే ప్రారంభించడం, నాలుగు ఇళ్లు మాత్రమే స్లాబ్ వరకు పూర్తికావడంతో మిగితా వారు కూడా త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. త్వరలో పూర్తయిన నాలుగు గృహాలను ప్రారంభోత్సవాలకు త్వరగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇల్లు నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పద్మాజీవాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవల ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందిన నలుగురు విద్యార్థులను సన్మానించి మిగితా విద్యార్థులు వారి బాటలో నడవాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల కేందరంలోని అటవీ ప్రాంతంలో నిర్మించిన ఫాంపాండ్‌ను పరిశీలించి రైతులకు ఫాంపాండ్‌లపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా పద్మాజీవాడి గ్రామంలో పాఠశాల ఆవరణలో, సదాశివనగర్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సంతోస్ కుమార్, ఎంపీవో సురేందర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, అటవీశాఖ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లను పెంచాలి

### ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



లింగంపేట కళాశాలలో మాట్లాడుతున్న ఒడ్డెన్న

లింగంపేట/నాగిరెడ్డిపేట, జులై 17 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న అన్నారు. ఆయన గురువారం లింగంపేట, తాడ్వాయి, భిక్కనూర్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లింగంపేట కళాశాలలో లెక్చరర్లు, ప్రిన్సిపాల్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత సంవత్సరం రిజల్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. లింగంపేట కళాశాల 90 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో నెం.1గా ఉందని అదే ఉత్తీర్ణతను కొనసాగించాలని ఆయన సూచించారు. అడ్మిషన్ల గడువు ఈనెల 31తో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు కళాశాలలో మొదటి సంవత్సరంలో 180 అడ్మిషన్లు ఉన్నాయని, ఈనెల 31 వరకు కళాశాలలో 220 అడ్మిషన్లకు పెంచాలని ప్రిన్సిపాల్ నరెందర్‌కు ఆయన సూచించారు. కళాశాలల్లో హాజరు తగ్గకుండా విద్యార్థులకు ఫోన్‌లు చేసి కళాశాలకు వచ్చేలా కౌన్సెలింగ్ నిర్వహించి వారు చదువుకునేలా ప్రొత్సహించాలని ఆయన లెక్చరర్లను ఆదేశించారు. కళాశాలలోని తరగతి గదులు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయని సీసీ కెమెరాలు బోర్డులోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయబడ్డాయని విద్యార్థులు, లెక్చరర్లు ఏం చేస్తున్నారన్నది కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఇంటర్ జిల్లా నోడల్ అధికారి శేక్‌సలామ్, ప్రిన్సిపాల్ నరెందర్, లెక్చరర్లు శివ, రాజయ్య, స్వామిగౌడ్, అంజయ్య, దుర్గయ్య, దర్‌సింగ్, నాగు, అంజమ్మ, శ్రీలత, షైమద్, ఆనంద్‌రెడ్డి, నాగయ్యలతో పాటు విద్యార్థులు ఉన్నారు.

**నాగిరెడ్డిపేట:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు లెక్చరర్లు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న కోరారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరంలో 75 మంది విద్యార్థుల సంఖ్య ఉండగా, ఈ సంఖ్యను వందకు పైగా పెంచడం కోసం కళాశాల లెక్చరర్లు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రస్తుతం కళాశాలలో లెక్చరర్ల కొరత లేనందున, అడ్మిషన్లు పెంచడం పైన, ఉత్తమ ఫలితాల సాధన కోసం లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా లెక్చరర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరేందర్, కళాశాల ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.



కొచ్చెరి మైసమ్మకు బోనాలు సమర్పించడానికి వెళుతున్న మహిళలు

# కొచ్చెరి మైసమ్మకు బోనాల సమర్పణ

నసురుల్లాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో బోనాల పండుగ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ దేవాలయానికి మైలారం గ్రామస్థులు అమ్మవారికి ప్రతీ ఇంటి నుంచి గురువారం ఆడపడుచులతో, గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయానికి బోనాలతో బయల్దేరి బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. శుక్రవారం ప్రతీ ఇంటి నుంచి కుటుంబ సమేతంగా ఆలయ ప్రాంగణంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకొని బంధుమిత్రులతో కలిసి పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు తీసుకుంటారని గ్రామస్థులు పేర్కొన్నారు. మైలారం గ్రామంతో సహ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహారాష్ట్ర, కర్ణాటక, నుంచి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని మైసమ్మను దర్శించుకుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ సమీపంలోని, గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ : బీసీడబ్ల్యూవో

కామారెడ్డి టౌన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులకు గ్రూప్స్-1,2,3,4, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్లకు ఉచిత ఫౌండేషన్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీజ్ తెలిపారు. నిజామాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో వచ్చే నెల 25 నుంచి 150 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టీజీస్టడీసర్కిల్. సీజీజీ.జీవోవి.ఇన్ ద్వారా వచ్చేనెల 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల లోపు కలిగి ఉండాలని తెలిపారు. డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000 చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 08462-241055 ను సంప్రదించాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

రాజంపేట, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్గొండ, కొండాపూర్, గుండారం గ్రామాల్లో గురువారం వన మహోత్సవం సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 వేల మొక్కలు నాటేందుకు అంచనాలు తయారు చేశామని మొక్కలు నాటేందుకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు తగు సూచనలు జారీ చేశామని తెలిపారు. గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పునాదులు నాణ్యతతో నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల ప్రారంభించాలని సూచించారు. బిల్లుల కోసం మధ్యవర్తులను ఎవరికీ కూడా డబ్బులు ఇవ్వవద్దని అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వమే నేరుగా వారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఘురాం, ఏపీవో శృతి, పంచాయతీ కార్యదర్శులు శ్రీజ, లక్ష్మణ్, వంశీక్రిష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ అమ్మ ఆదర్శ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీపీఆర్‌వో

## కళాశాల అభివృద్ధి
# పనులకు నిధులు మంజూరు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మద్నూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు గాను ప్రభుత్వం రూ. 36.50 లక్షలు మంజూరు చేసింది. గత నెల 23 'ఆంధ్రజ్యోతి' జిల్లా పేజీలో 'కళాశాలలో సమస్యల తిష్ట' అనే కథనానికి ప్రభుత్వం స్పందించి రూ.36.50లక్షలు మంజూరు చేసింది. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమావేశంలో డీపీఆర్‌వో రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు మరమ్మతులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలోనే చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి పనులను మరమ్మతులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ప్రేమలత, సభ్యులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నిధుల ఖర్చుపై ఆడిట్ నిర్వహించాలి

- నిధుల గోల్‌మాల్, పరీక్షలకు బయటకు పంపుతున్న అంశాలపై ప్రధాన చర్చ
- 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల వచ్చిన పలు కథనాల్లోని అంశాల ప్రస్తావన
- ఆరోగ్యశ్రీ కేసులు ఎందుకు తక్కువయ్యాయని ప్రశ్నించిన కలెక్టర్
- సమావేశానికి హాజరు కాని ప్రజా ప్రతిప్రతినిధులు

కామారెడ్డి టౌన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ నిధుల ఖర్చుపై ఆడిట్ నిర్వహించాలని, రెండు వారాల్లో 2023 నుంచి ఖర్చుపెట్టిన నిధుల వివరాలు తెలుపాలని స్థానిక సంస్థల కలెక్టర్ చందర్‌నాయక్‌కు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లకు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. గురువారం



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రిలో కలెక్టర్ అధ్యక్షతన హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటి) సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానంగా 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల వచ్చిన మాయచేసి మాయం చేస్తున్నారు. గురువారం 'ఇకనైన రోగులకు మెరుగైన సేవలు అందేనా' అనే కథనాలలోని పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలిసింది. ముఖ్యంగా నిధుల గోల్‌మాల్, పరీక్షలకు బయటకు పంపుతున్న అంశాలపై ప్రధాన చర్చ జరిగిందని సమాచారం. ఆరోగ్యశ్రీ కేసులు ఎందుకు తక్కువయ్యాయని గతంలో ఉన్న కేసుల వివరాలు ప్రస్తుత వివరాలు తెలుపాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిసింది. దాదాపు 40 నుంచి 60లక్షల నిధులు తప్పుదోవ పట్టినట్లు కథనాలు ప్రచురితం కావడంతో ఆ నిధులకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో తెలుపాలని ఆదేశించారు. పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎస్‌డీపీకి సంబంధించి, ప్లేట్‌లెట్స్ ఇతర పరీక్షలకు సంబంధించి బయటకు రాస్తున్నారని తెలుపడంతో వాటిపై విచారణ జరిపి సమగ్ర రిపోర్టును అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని తెలిపారు. పేషంట్ రిజిస్ట్రేషన్ కోసం షెడ్ నిర్మాణంపై చర్చించారు. నీటి కొరతను నివారించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్‌డీఎస్ నిధులు రోగుల సౌకర్యార్థం ఎలా వినియోగించాలో సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్లు ఫరిదా, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### హాజరుకాని ప్రజాప్రతినిధులు

హెచ్‌డీఎస్ మీటింగ్‌లో ఎంపీతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలు పాల్గొనాల్సి ఉండగా ఏ ఒక్క ప్రజాప్రతినిధి పాల్గొనలేదు.వివిధ కారణాలతో కొందరు హాజరు కాలేదని సమాచారం. మిగిలిన వారికి పూర్తిస్థాయిలో సమాచారం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఆయా నియోజకవర్గాలకు చెందిన ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రికి వచ్చిన సందర్భాల్లో పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు, ఏపే సమస్యలను ఏ విధంగా పరిష్కారించాలో చర్చించేందుకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని సభ్యులు ఆశించినప్పటికీ నిరాశే మిగిలిందనే చర్చ సాగడం

( మిగతా 8వ పేజీలో )

# ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలి

● ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


ఆర్మూర్‌లో ప్రభుత్వభూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ , జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ ప్రాంతంలో లేఅవుట్లలో వదిలిన పదిశాతం భూములను పరిరక్షించాలని, వాటిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పదిశాతం, ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జా అయిన భూములు, అన్యక్రాంతమైన భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి బోర్డులు పెట్టాలని సూచించారు. వివిధ వెంచర్లలో నాలుగు ఎకరాలకు పైగా భూమిని గుర్తించామని వాటిలో చెట్లు నాటాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పెర్కిట్ విశాఖ కాలనీలో ఇరిగేషన్ భూముల హద్దులను గుర్తించాలని అధికారులు సమన్వయంతో పనిచేసి అసైండ్ భూములలో కట్టడాలకు పర్మిషన్ ఇవ్వకుండా ఉండాలని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కాలనీవాసులదేనన్నారు. ఈ సందర్భంగా గూండ్ల చెరువు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వినాయక నిమ్మజ్జనం సందర్భంగా విగ్రహాలు లోపలికి తీసుకు రావడం కష్టమవుతుందని రోడ్లు వెడల్పు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మామిడిపల్లిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నాయకులు కలిగోట గంగాధర్, చిన్నారెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

భీమ్‌గల్ , జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణకేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలకు చెందిన ఆరోతరగతి విద్యార్థి శ్రీమాన్ నవోదయ విద్యాలయ సమితికి (నిజామాబాద్) ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ జి.బసంత్‌రెడ్డి, కమిటీసభ్యులు సరస్వతి విద్యాపీఠం ఇందూర్ విభాగ్ ప్రముఖ్ పక్కి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దేవి, రవినాథ్, ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ జి.నర్సారెడ్డి, అకాడమిక్ ఇన్‌చార్జి సాయిచరణ్, ఉపాధ్యాయులు శ్రీమాన్‌ను అభినందించారు.

## క్రైం న్యూస్

### జానకంపేటలో చిరుత పులి కలకలం


చిరుత ఆనవాళ్లను పరిశీలిస్తున్న అధికారులు

ఎడపల్లి, జూలై17(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జానకంపేట గ్రామంలో బుధవారం రాత్రి చిరుతపులి కలకలం రేపింది. గ్రామానికి చెందిన వెల్మల సందీప్ అనే వ్యక్తికి చెందిన పశువుల పాక నుంచి బుధవారం రాత్రి చిరుత పులి మేకపిల్లలను ఎత్తుకెళ్లింది. పశువుల పాకలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో చిరుతపులి మేక పిల్లను ఎత్తుకెళ్లిన దృశ్యాలు కనిపించాయి. గురువారం ఉదయం వెల్మల సందీప్ ఫారెస్టు అధికారులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్టు అధికారులు చిరుత పులి ఆనవాళ్లను పరిశీలించారు.

### లేగదూడను చంపిన చిరుతపులి


చనిపోయిన లేగదూడను పరిశీలిస్తున్న అధికారులు

సిరికొండ జులై 17 (ఆంధ్రజ్యోతి) : పాకాల అడవిలో చిరుతపులి దాడి చేసిన సంఘటనలో లేగదూడ చనిపోయింది. ఇటీవల మండలానికి పెద్దపులి వచ్చిందని తాటిపల్లి చెరువులో పాదముద్రల ద్వారా ఎనిమల్ ట్రాకర్ సిబ్బంది గుర్తించిన విషయం పాఠకులకు విదితమే. పందిమడుగు సెక్షన్ పరిధిలో గల పాకాల సౌత్‌బీట్‌లో 495 కంపార్టుమెంట్‌లో ఆవు చనిపోయిందని అందిన సమాచారం మేరకు గాలించగా పాకాల గ్రామానికి చెందిన తేజవత్ బాబుకు చెందిన లేగదూడ చనిపోయి ఉంది. జరిగిన సంఘట గురించి తెలుసుకున్న నిజామాబాద్ డీఎఫ్‌వో భోగ నిఖిత,ఆర్మూర్ ఎఫ్‌డీవో భవాని శంకర్,కామారెడ్డి ఎఫ్‌డీవో రామకృష్ణ, రేంజ్ అధికారులు రవీందర్,వాసుదేవ్,ఎనిమల్ ట్రాకర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చి ఆవును చంపింది పెద్దపులా, చిరుతపులా అని పరిశీలించారు. ఎనిమల్ ట్రాకర్ సిబ్బంది చిరుత పులిగా నిర్ధారణ చేశారు. చనిపోయిన లేగ దూడకు పశువైద్యాధికారి డాక్టర్ అభిషేక్ పోస్టుమార్టం చేశారు. లేగదూడ చనిపోయిన బాబుకు అటవీ శాఖ ద్వారా నష్ట పరిహారం మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఎఫ్‌వో రేంజ్ అధికారిని ఆదేశించారు.

### అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మోపాల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మోపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్రాబాద్ గ్రామానికి చెందిన ప్రకాశ్ (41) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుష్మిత తెలిపారు. రెండు రోజుల క్రితం ప్రకాశ్ తన వ్యవసాయ పొలం వద్ద అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన ప్రకాశ్ ఇంటికి వచ్చి వాంతులు చేసుకోవడంతో వెంటనే కుటుంబసభ్యులు గమనించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్లు ఎస్సై తెలిపారు. ప్రకాశ్ కొన్ని రోజుల క్రితం గల్ఫ్ దేశం వెళ్లి 4లక్షల వరకు అప్పు చేశాడని అప్పుల బాధతోనే ప్రకాశ్ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రకాశ్‌కు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

**ఆర్మూర్‌లో మహిళ...**

**ఆర్మూర్ టౌన్ :** పట్టణంలోని రాజారాంనగర్ కాలనీకి చెందిన నీరుగంటి శశికళ (40) అనే మహిళ ఇంటిలో పైప్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అదే కాలనీకి చెందిన వడ్డి వ్యాపారి శ్రీనివాస్ వద్ద గతంలో 15వేలు అప్పుగా తీసుకున్నారు. ఇప్పటి వరకు 36 వేల వడ్డి కట్టినా అసలు కట్టమని వేధించడంతో కట్టలేని పరిస్థితిలో ఉన్నామని తెలుపగా శ్రీనివాస్ ఆమెను బెదిరించారు. ఎలాగైనా కట్టాలని ఒత్తిడి చేయడంతో బాధలు భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నదని ఆమె కుమారుడు యోగేశ్వర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

రెంజల్,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్గాం శివారులో బుధవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు వ్యక్తులకు జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బోర్గాంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా నెహ్రూనగర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, ఎడపల్లి మండలానికి మరో వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడపడంతో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అవ్వడంతో ఇరువురిపై కేసునమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా గురువారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి ఒక వ్యక్తికి మూడు రోజులు, మరో వ్యక్తికి ఒక రోజు జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రెంజల్,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా, పేపర్‌మిల్ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. డ్రైవర్‌తో పాటు ఓనర్‌పైన కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# పామాయిల్ సాగును ప్రోత్సహించాలి

● రైతులకు అదనపు ఆదాయం
● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవీపేట,జూలై17(ఆంధ్రజ్యోతి): రైతులు వరి పంటతో పాటు పామాయిల్ పంటల సాగుపై సైతం దృష్టి సారించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పామాయిల్ పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం సమకూర్చే అవకాశం ఉందన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏలు బాధ్యతయుతంగా పనిచేయాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేవలం సంవత్సరంన్నర కాలంలో రాష్ట్రంలో ఆరులక్షల రేషన్ కార్డులు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడడంతో పాటు మంచి ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ, హౌసింగ్, ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యాశాఖ, వ్యవసాయం వంటి వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బీన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, వైస్‌చైర్మన్ రాంచందర్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీవో నాగనాథ్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ :** ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో ఎస్సీసబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న అన్ని సౌకర్యాలను తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైని కిరణ్, శివ, సాయిబాబా గౌడ్, క్రాంతి కుమార్, ఖుద్దుస్, నర్సయ్య, రవీందర్ గౌడ్, సగ్గు వెంకటి, అసాని అనిల్, యోగేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డిని గురువారం మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధ పడుతున్న సాయిరెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**బోధన్ :** బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో కల్వర్టులు, డ్రైనేజీల వద్ద మురికినీరు, వర్షపు నీరు నిలిచి ఉండకుండా పారిశుద్ధ్య విభాగం సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని రాకాసిపేటతో పాటు పలు వార్డులను ఆయన సందర్శించారు. ఆయన వెంట సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, కమిషనర్ జాదవ్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, అఖిల్ ఫారూఖీ, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాలూర సొసైటీ అధ్యక్షులు అల్లె జనార్దన్, కార్యదర్శి బస్వంత్ రావు, సభ్యులు సందీప్ రెడ్డి, రామకృష్ణ, భూమయ్య, సాయిలు, దేవేందర్ తదితరులున్నారు.

## వేతనాలు వెంటనే చెల్లించాలి

తాడ్వాయి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను వెంటనే చెల్లించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అన్నారు. అనంతరం ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీకి వినతిపత్రం సమర్పించారు. ఇందులో మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడు, సెక్రటరి సంతోష్, ఉపాధ్యక్షుడు రమేష్, అన్నీ గ్రామా ల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

తాడ్వాయి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణాజివాడి గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న బాధితురాలికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే నాలుగు లక్షల ఎల్‌వోసీని అందజేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు రాజీవ్, అధికార ప్రతినిధి షౌకత్ అలీ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

తాడ్వాయి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్కల్, దేమీకలాన్ గ్రామంలో రెండురోజుల క్రితం మరణించిన సొసైటీ చైర్మన్ రాజారెడ్డి తల్లి కాటిపల్లి సావిత్రమ్మ మరణించిన విషయం తెలిసి గురువారం ఎల్లారెడ్డి రాష్ట్ర బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి పరామర్శించారు. అనంతరం కన్కల్ గ్రామంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడ్డం వెంకట్ రామ్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు, మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పాం సాగుపై రైతులు దృష్టి సారించాలి

జక్రాన్‌పల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పాం సాగు పంటపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయాధికారిని దేవిక అన్నారు. గురువారం జక్రాన్‌పల్లిలోని రైతు వేదిక భవనంలో ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆయిల్ పాం సాగుకోసం పలు రకాల సబ్సిడీలను అందిస్తు ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం ఈ పంట సాగు పై మెలకువలతో పాటు ఈ సాగు పంటకు సంబందించిన పతకం గురించి రైతులకు అవగామన కల్పిస్తు వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీకాంత్, బాస్కర్, సుభష్య, శివప్రసాద్, ప్రీయూనిక్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి రాకేష్, రైతులు పాల్గొన్నారు.

### మచ్చర్లలో సదస్సు..

ఆలూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మచ్చర్లలో ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాంబాబు మాట్లాడుతూ ఆయిల్ పాం సాగుచేయడం వల్ల రైతులు ఆర్థికంగా లబ్ధిపొందవచ్చన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి సబ్సిడీలు, ప్రోత్సహం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయిల్ పాం కంపెనీ ప్రెసిడెంట్ అరుణ్, సింగిల్ విండో డైరెక్టర్ నర్సారెడ్డి, ఏఈవో రమ్య పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వీడీసీ సభ్యులు

కమ్మర్‌పల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని, గ్రామం యావత్తు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకుంటు కమ్మర్‌పల్లిలో గురువారం గ్రామాబివృద్దికమిటీ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు గ్రామ రక్షక దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర గంగాజలలతో దేవతామూర్తులకు జలాభిషేకం చేస్తు వర్షాలు కురిపించాలని ప్రత్యేక పూజలద్వార వేడుకున్నారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలతో గ్రామశివారుల్లో కొలువైఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కుల చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు బోగ రామస్వామి, ఉపాధ్యక్షులు గణేష్, కోశాధికారి నూకల బుచ్చిమల్లయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి తోడ్పాటు అందించాలి

● బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో

బోధన్, జూలై17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తోడ్పటు అందించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి బోధన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థలు, వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. విద్యాసంస్థల ఆవరణలో, విద్యాసంస్థల రోడ్ల వెంబడి నీడనిచ్చే చెట్లు, పండ్ల చెట్లు, ఔషధ మొక్కలు, ఇతర మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, పచ్చదనాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. బోధన్ డివిజన్‌లోని విద్యాసంస్థలు అన్ని వన మహోత్సవ కార్యక్రమానికి కృషి చేయాలన్నారు.

## కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక

ఆర్మూర్ టౌన్ , జూలై 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కొనసాగుతుంది. గురువారం మున్సిపల్ పరిధిలోని 11, 26 వార్డులలో మహిళలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని, సిజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణ మౌళి, ఇంచార్జి సానిటరి ఇన్‌స్పెక్టర్ సురేష్, వార్డ్ ఆఫీసర్‌లు ప్రవళిక , నితిష్, జవాన్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.


తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

# యంచలో పలు ఇళ్లలో చోరీ

నవీపేట,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలో బుధవారం అర్ధరాత్రి పలు ఇళ్లలో చోరీ జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇద్దరు దొంగలు చేతిలో మారణాయుధాలు ధరించి బుధవారం అర్ధరాత్రి యంచ గ్రామంలోకి ప్రవేశించారు. గ్రామానికి చెందిన పులి భూమయ్య ఇంటి ఆరుబయట నిలిపి ఉంచిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. రాములు, పెద్ద మారుతిలకు చెందిన తాళం వేసిన ఇళ్లలో చోరీకి విఫలయత్నం చేశారు. గ్రామంలో అద్దెకు ఉంటున్న నర్సయ్య అనే ప్రైవేట్ ఉపాధ్యాయుడు తన ఇంటికి తాళం వేసి నందిగామకు వెళ్లారు. దొంగలు ఇంటి తాళాన్ని పగులగొట్టి బీరువాలో ఉన్న రెండున్నర తులాల బంగారం, 50వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. దొంగలకు సంబంధించిన ఆనవాళ్లు సీసీ కెమెరాల్లో నమోదు అయ్యాయి. చోరీకి పాల్పడే ఇళ్లకు సమీపంలో ఉన్న పలు ఇళ్లకు దొంగలు గడియ పెట్టి ఈ చర్యకు పాల్పడ్డారు. అలికిడి విన్న స్థానికులు దొంగలను వెంబడించినప్పటికీ వారు చేతికి చిక్కలేదు. గురువారం ఉదయం సంఘటనా స్థలానికి నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్ఐ వినయ్‌లు వెళ్లి వివరాలు సేకరించారు. క్లూస్‌టీమ్ సభ్యులు పలు ఆధారాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎత్తొండలో పేకాట స్థావరంపై దాడి

కోటగిరి,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎత్తొండ గ్రామంలో గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి 14మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. పేకాట స్థావరంలో 24,200రూపాయలతో పాటు 8సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ

కోటగిరి,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎత్తొండ క్యాంప్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ తన ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాలలో 65మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాపారావు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు అధినేత కోనేరు వెంకట సుబ్బారావు, బీజేపీ నాయకులు విలాస్, శ్యామ్, వెంకటేష్, ప్రకాష్, హరికృష్ణ పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో

కమ్మర్‌పల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజాశ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని అమీర్‌నగర్, ఇనాయత్‌నగర్, నర్సాపూర్, డీసీ తండా గ్రామాలలో పర్యటిస్తు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఇందరమ్మ ఇడ్ల నిర్మాణ పనులకు సంభందించిన యాప్‌ను ఆయన పరిశీలలించారు ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయితి కార్యదర్శులు గ్రామ ఇందిరమ్మ కమిటిసభ్యులు ఉన్నారు.

## 'మహిళా సంఘాలు రుణాలను వినియోగించుకోవాలి'

బోధన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు మహిళ సంఘాల్లో ఉంటే వారికి ఇచ్చే ప్రత్యేక రుణాలు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్‌కృష్ణ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ సం ఘాల్లోని సభ్యులు వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కావాల్సిన డబ్బులను సమకూర్చాలన్నారు. ఎవరికైతే ఇంటి నిర్మాణానికి డబ్బులు అవసరం ఉంటే అటువంటి వారికి లక్షరూపాయల వరకు రుణాలు అందజేయాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై దిశానిర్దేశం చేశారు. డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు నుంచి, సమాఖ్య నుంచి కాని రుణం ఇప్పించి వారు ఇల్లు నిర్మించుకునేలా సహకారం అందించాలన్నారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాన్ని వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేష్, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీవోలు శ్రీనివాస్, రిసోర్స్‌పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ గ్రీన్ సభ్యులు

ఆర్మూర్ టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జంటిల్ కిడ్స్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. పర్యావరణాన్ని సంరక్షించడంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను స్కూల్ యాజమాన్యానికి అప్పగించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, కార్యదర్శి శ్రీనివాస్, దాచపల్లి సంతోష్, బాలాజీ రావు, పోల్కం వేణు, నసీరుద్దిన్, గోపికృష్ణ, గంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మండల బంజారా సంఘం కార్యవర్గం ఎన్నిక

కోటగిరి,జూలై17(ఆంధ్రజ్యోతి): మండల బంజారా సంఘం కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలిండియా బంజారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి నాయక్ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఫకీరా నాయక్, ప్రధాన కార్యదర్శిగా శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడిగా మోహన్, యశ్వంత్, కోశాధికారిగా నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు రవి రాథోడ్, రంజ్యా నాయక్ పాల్గొన్నారు.

## 'ప్రజల పక్షాన పోరాడితే దాడులా'

భీమ్‌గల్ , జూలై 17 (ఆంధ్రజ్యోతి): చర్చలకు సిద్ధమని సవాల్ విసిరి ఎమ్మెల్యే నివాస గృహంపై కార్యకర్తలతో దాడికి యత్నించడమా సరికాదని డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టన కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. దాడి చేయించడం పరికి మాలిన చర్య అని అన్నారు. సమావేశంలో బాల్కొండ నియోజకవర్గంలోని అన్నా మండలాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

నవీపేట,జూలై17(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును గురువారం పలువురు మండల బీజేపీ నాయకులు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలిపే లక్ష్యంగా పని చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్ యాదవ్, బూనాది ప్రవీణ్, శివ, ప్రేమ్ సింగ్ నాయక్ తదితరులున్నారు.

## పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలి

కమ్మర్‌పల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తు, బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడదలచేయాలని డిమాండ్ చేశా రు. మండలంలోని కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి, బషీరాబాద్, హాసాకొత్తూర్, ఉప్లూర్ ఉన్నత పాఠశాలల్లో 2025 సంవత్సరానికి సంభందించి పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంజద్ సుల్తాన్, రాష్ట్ర అసోసియోట్ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకిషన్, మండల అసోసియోట్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, మండల కార్యదర్శి రోహిత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

నవీపేట,జూలై17(ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలాపూర్ శివారులోని డీ50/4/10 ఉప కాలువకు సంబంధించిన దారిని ఇటీవల రైతులు స్వచ్ఛందంగా 3లక్షల రూపాయల వ్యయంతో దారిని ఏర్పాటు చేసుకున్నారు. సంబంధిత దారిని కమలాపూర్‌కు చెందిన ఒక వ్యక్తి జేసీబీతో ధ్వంసం చేశారు. ఈ విషయంపై గురువారం గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కేంద్రంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం నవీపేటలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఉప కాలువ ధ్వంసంపై విచారణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ ఉప కాలువ ధ్వంసమైన ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు ఉప కాలువ సరిహద్దులను కొలతలు నిర్వహించారు.


నెమలి గ్రామంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏఈవో గ్రీష్మ

## రైతులు ఫార్మర్ ఐడీ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నసురుల్లాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మిర్జాపూర్ క్లస్టర్‌లోని రైతులు అందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈవో గ్రీష్మ అన్నారు. గురువారం ఆమె నెమలి గ్రామంలో రైతులతో మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా, సాయి హెల్త్‌కార్డు వంటి పథకాలు వర్తిస్తాయని ఆమె అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌచ్‌ల పంపిణీ

పెద్ద కొడప్‌గల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబల్‌గాం పాఠశాలకు చెందిన చిన్నారులకు గురువారం ఉపాధ్యాయులు పౌచ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం పౌచ్‌లను అందజేసిందని తెలిపారు. మారుమూల ప్రాంతంలో గల తమ పాఠశాల విద్యార్థులకు పౌచ్‌లు అందించిన మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు గ్రీన్ బోర్డుల సరఫరా

పెద్ద కొడప్‌గల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో గల పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు గ్రీన్ బోర్డులను సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ప్రవీణ్ మాట్లాడుతు మండలంలోని 27 పాఠశాలలకు 67 గ్రీన్ బోర్డులను అధికారులు సరఫరా చేశారన్నారు. గతంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు బోధించే సమయంలో గోడలపై గల బ్లాక్ బోర్డులపై రాస్తూ బోధన చేసేవారన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గ్రీన్ బోర్డులను సరఫరా చేసిందన్నారు.

## బీటీ రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు నడిపితే కేసులు

మద్నూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : బీటీ రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ అధికారి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం మండలంలోని మేనూర్ గ్రామంలో కేజ్‌వీల్స్ ట్రాక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి బీటీ రోడ్లు వేయిస్తుందని. ఆ రోడ్లపైనే ట్రాక్టర్ కేజ్‌వీల్స్ నడపటం వల్ల రోడ్లన్నీ చెడిపోతున్నాయని, రైతులు బీటీ రోడ్లపై కాకుండా మట్టి రోడ్లపై, వ్యవసాయ రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడుపుకోవాలని సూచించారు. గురువారం బీటీ రోడ్లపై నడుపుతున్న రెండు కేజ్‌వీల్స్ ట్రాక్టర్లపై కేసులు నమోదు చేశామని సూచించారు. బీటీ రోడ్లపై ట్రాక్టర్ కేజ్‌వీల్స్ నడప రాదంటూ ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## నసురుల్లాబాద్ ఎంపీడీవోగా రవీశ్వర్‌గౌడ్



నసురుల్లాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ నూతన ఎంపీడీవోగా రవీశ్వర్‌గౌడ్ గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## పీఆర్‌టీయూ సభ్యత్వ వారోత్సవాలు

మద్నూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ 2025 సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా డోంగ్లి మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఎం.సునీల్, ప్రధాన కార్యదర్శి కె.మారుతి ఆధ్వర్యంలో మొగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు దయానంద్‌లతో పలువురికి సభ్యత్వ నమో దు చేయించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలోని పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు 2025 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అధ్యక్షులు కోరారు. పీఆర్‌టీయూ సంఘంలో సభ్యులుగా ఉన్న వారికి సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## బీసీ సంఘం నుంచి దత్తు, నిఖిల్‌గౌడ్ తొలగింపు

కామారెడ్డి టౌన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): బీసీ సంఘం నుంచి బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు, నిఖిల్‌గౌడ్‌లను తొలగిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజులు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్‌లు, ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని, వారు గత 10 సంవత్సరాల్లో ఎప్పుడో బీసీ సంఘం కార్యక్రమాల్లో పాల్గొనలేదని తెలిపారు. కేవలం వసూళ్లే లక్ష్యంగా తిరుగుతున్నందున బీసీ సంఘానికి వారికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.


ఎక్స్‌కవేటర్ సహాయంతో దున్నుతున్న దృశ్యం

## కబ్జాకు గురైనా అటవీశాఖ భూమి స్వాధీనం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో అటవీ పరిధిలోని కబ్జాకు గురైనా ఐదు ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నట్లు గురువారం ఎల్లారెడ్డి మండల అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు సుమారు ఐదు ఎకరాల భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నట్లు గుర్తించి స్థానిక పోలీసుల సహాయంతో ఎక్స్‌కవేటర్‌తో కందకాలు చేసి ఆ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు పృథ్వీరాజ్, మార్టిన్, వినోద్, బీట్ అధికారి భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను కలిసిన బస్వాపూర్ యువకులు

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన బస్వాపూర్ యువకులు

భిక్కనూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన యువకులు గురువారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను యువకులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, రానున్న స్థానిక ఎన్నికలపై మాజీ ఎమ్మెల్యేతో చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళా బృందం సభ్యులు

మద్నూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య, సైబర్ నేరాల నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కళాశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై, మాదకద్రవ్యాల వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తున్నామని పోలీసు కళాబృందం సభ్యులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై, షీ టీం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్స్ నియమింపబడ్డారని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగం, అధ్యాపకులు, షీ టీం బాన్సువాడ డివిజన్ ఇన్‌చార్జి అనిల్ కుమార్, కళా బృందం సభ్యులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి కోసం ఫారెస్ట్ అధికారుల గాలింపు చర్యలు

రామారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్కూల్ తండాలో ఇటీవల జరిగిన చిరుత పులి అడవిపందిని తినేసి వెళ్లిన విషయం తెలిసింది. ఫారెస్టు అధికారులు కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గత శనివారం అడవి పందిపై దాడి చేసి చిరుత పులి తినేసిన విషయం తెలిసింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు గత శనివారం నుంచి గురువారం వరకు అడుగు ప్రాంతాల్లో చిరుత పులి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. స్కూల్ తండాకు చెందిన నలుగురిని ఫారెస్టు అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ప్రతీరోజు ఫారెస్టు అధికారులు రామారెడ్డి మండలంతో పాటు మాచిరెడ్డి, సిరికొండ, దర్పల్లి, తదితర మండలాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు పులిజాడ కోసం తిరుగుతున్నారు. ట్యాబ్ కెమెరాలు రెండు సగరంతో పెద్దపులి జాడ తెలుసుకోవడానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. అడవి అధికారులకు పెద్దపులి జాడా తెలుసుకోవడానికి కత్తి మీద సాములా నెలకొంది. పులిజాడ తెలిసే వరకు ముమ్మర గా లింపు చర్యలు చేపడుతామని ఎఫ్ఆర్‌వో దివ్య పేర్కొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ

దోమకొండ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రిజిస్టర్లు, రికార్డులను, పాఠశాల పరిసరాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, జ్యోతి, శ్రీనివాసులు, రామరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ ఇళ్ల నిర్మాణాల నిలిపివేత

నాగిరెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపాల్‌పేట్‌లో ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను నిలిపివేసినట్టు స్థానిక తహ సీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రక్కన గల సర్వేనెంబర్ 498లో ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు జరుపుతున్నందున ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. 498 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ స్థలంలో ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు చేపట్టవద్దని, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఆయన గోపాల్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కిష్టయ్యను ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ మహ్మద్, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, రెవెన్యూ సిబ్బంది సాయిలు తదితరులున్నారు.

## నాగిరెడ్డిపేటకు 78 కొత్త రేషన్ కార్డులు

నాగిరెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో 78 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలి పారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మండలానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని, ప్రస్తుతం 78 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

సదాశివనగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 35మంది విద్యార్థులకు టై, బెల్టు, ఐడీకార్డులను సదాశివనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాల లాంటి చేయడం సంతోషంగా ఉందన్నారు. నా కుమారుడి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టులను, ఐడీకార్డులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గాదారి రాజారెడ్డి, ఉపాధ్యాయులు ఎండీ సాకీర్, క్లబ్ ప్రతినిధులు కమలాకర్‌రావు, లింబారెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, రాజయ్య, ఆశ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఆర్‌ఎంపీ, పీఎంపీ ఎన్నికలు లేవు'

కామారెడ్డిటౌన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆర్ఎంపీ,పీఎంపీ ఎన్నికలు ఏమి లేవని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోలీసురాజేశ్వర్‌రావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర,జిల్లా కమిటి ఆదేశాలు ఏమి లేకుండానే వివిధ మండలాల్లో, గ్రామాలలో ఆర్ఎంపీ, పీఎంపీలను కలిసి సంఘం ఎన్నికలు ఉన్నాయని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. మా అసోసియేషన్ పేరుచెప్పి ఆర్ఎంపీ, పీఎంపీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పట్లో కొత్తకమిటిలు ఏమి లేవని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## రాజమ్మ తండాలో వైద్య శిబిరం

రామారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజమ్మ తండాలో హెల్త్ క్యాంప్ నిర్వహిం చారు. గురువారం జ్వరంతో బాధపడుతున్న వారికి రక్తం శాంపిల్స్ సేకరించారు. పరీక్షలను టీ హబ్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి పంపారు. రామారెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్ నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తో కలిసి విలేజ్ శానిటేషన్ పరిశీలించారు.

## హస్గుల్‌లో సోయా పంటల పరిశీలన

బిచ్కుంద, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్గుల్ గ్రామంలో మండల వ్యవసాయాధికారి అమర్‌ప్రసాద్ సోయాపంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోయాపంటలో వేరుకుళ్లు తెగుళ్లు, కాండం తొలుచు ఈగ ఉధృతి ఆశించడం జరిగిందని తెలిపారు. వేరుకుళ్లు తెగులు నివారణకు టేబుకోనజోల్ మందు ఎకరానికి 200మి.లీ లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ మందు ఎకరానికి 600 గ్రాముల నీటిలో కలిపి మొక్కల మొదళ్లలో తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. కాండం తొలుచు ఈగ నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరానికి 100 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ మందు ఎకరానికి 60మి.లీ పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భానుప్రశాంత్‌రెడ్డి, తదితరులు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● రూ. 8,903 నగదు స్వాధీనం ● ముగ్గురి అరెస్టు

నాగిరెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారెడ్డి శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై గురువారం రాత్రి దాడి జరిపి ముగ్గురు పేకాటరాయుళ్లను పట్టుకున్నట్టు వారి వద్ద నుంచి రూ.8,903లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలి పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధర్మారెడ్డి గ్రామ శివారులో గురువారం రాత్రి పేకాట ఆడుతున్నట్టు పక్క సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు. పేకాట స్థావరంపై దాడి జరపగా 9 మంది పేకాట ఆడుతుండగా అందులో ఆరుగురు పేకాటరాయుళ్లు పోలీసులను చూసి పరారయ్యారని, ముగ్గురిని పట్టుకున్నట్టు వారి వద్ద నుంచి 8,903 రూపాయల నగదుతో పాటు,మూడు సెల్‌ఫోన్లు, 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## హత్యకేసులో నిందితుడి రిమాండ్

బిచ్కుంద, జూలై 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రమేష్‌ను హత్యచేసిన కేసులో కాశీనాథ్ అనే నిందితుడిని రిమాండ్ చేసినట్లు బిచ్కుంద సీఐ రవికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిందితుడి భార్యతో రమేష్‌కు అక్రమ సంబంధం ఉందని అనుమానంతోనే రమేష్‌ను కాశీనాథ్ హత్యచేశాడని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై మోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామారెడ్డి ఎంపీడీవోకు సన్మానం

రామారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మోషంపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఉమా దత్తాద్రి ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో నాగేశ్వర్‌కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకుడు టేకుమట్ల రమేష్ కలిసి రామారెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి మోషం పూర్‌లో మురికి కాలువలు, దోమలు, ఈగలు ఎక్కువ అయ్యి ప్రజలను రోగాల బారిన పడేస్తున్నాయని ఆరోపించారు. ఈ సమస్య తీర్చాలని తెలుపగా ఎంపీడీఓ నాగేశ్వర్ వెంటనే గ్రామ కార్యదర్శి కి చెప్పి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కృషి చేయాలని కోరారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామ అయ్యప్ప ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కామారెడ్డి పట్టణానికి చెందిన ఉదయ్ గురుస్వామి రూ.51వేలు, శ్రీధర్ గురుస్వామి రూ.11వేలు, తిప్పాపూర్ గ్రామానికి చెందిన గాద శైలజ అశోక్ దంపతులు రూ.11వేలు అందజేయ్యగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపరి మౌనిక-భీంరెడ్డి దంపతులు ఆలయ ప్రాంగణంలో బోర్ వేయించడం జరిగిందన్నారు. అనంతరం దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక సమావేశం

● రామారెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్

రామారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేత్యత్వంలో గ్రామాల్లో, తండాల్లో మరుగుదొడ్లు తాగునీటి వసతి, మురికి కాలువల ఇబ్బందులు ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రామారెడ్డి ఎంపీడీవో నా గేశ్వర్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ ఫీల్డ్ అసి స్టెంట్లకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వనమహోత్సవం, ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులపై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పంచాయతీ కార్యదర్శులు సహకారం అందించాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఏలేటి తిరుపతి రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ధర్మారెడ్డి, సీనియార్ అసి స్టెంట్, జూ నియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో నాగేశ్వర్

## కోడ్‌హోప్ గ్లోబల్ సంస్థ సేవలు అభినందనీయం

● పాల్వంచ అధికారులు

మాచారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కోడ్ హోప్ గ్లోబల్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో రామమనోహర్‌రావు అన్నారు. గురువారం పాల్వంచ పాఠశాలలో సంస్థ ప్రతినిధులు బాలికలకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సుమరేటర్స్, మాచారెడ్డి పాఠశాలకు సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన మెటీరియల్స్‌ను అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు రూ. 20లక్షలు ఖర్చు చేసి 200 మంది బాలికలకు శానిటరీ నాప్కిన్స్ నాలుగు పాఠశాలలకు 40 కంప్యూటర్లు, 8 పాఠశాలలకు సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన మెటీరియల్స్, 10 పాఠశాలలకు ఇన్సుమరేటర్స్‌ను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భవిషత్తులో మరింత సహకారాన్ని సంస్థ తరుపున అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహారావు, రమణారెడ్డి, శైలజ, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.


పాల్వంచ పాఠశాలకు నాప్కిన్స్ అందజేస్తున్న దృశ్యం

## మొదట పరిషత్ ఎన్నికలేనా?

(5వ పేజీ తరువాయి)

స్థానాల సర్దుబాటుపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసి తుది జాబితాను ప్రకటించారు.

### గ్రామాల్లో ఎన్నికల సందడి

స్థానిక ఎన్నికల నగరా త్వరలో మోగనున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల హడావిడి మొదలు కానుంది. జిల్లా, మండల స్థాయి నేతల ప్రచారాలు, విమర్శలు ప్రతి విమర్శలతో గ్రామాలు హోరెత్తనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయిన క్రమంలో పార్టీలు ఈ ఎన్నికలపై దృష్టి సారించేలా సిద్ధమవుతున్నాయి. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పట్టు నిలుపుకోవాలని, ఇక్కడైన ప్రభావాన్ని దక్కించుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్నారు. అయితే షెడ్యూల్ విడుదల కాకున్నా ఎన్నికల నిర్వహణకు సంకేతాలు వస్తుండడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం సందడిగా మారింది. పార్టీల ముఖ్యనేతలు పర్యటించినప్పుడు ఆశావహులు వారి దృష్టిలో పడేలా హడావిడి చేస్తున్నారు.

## ఆరోగ్యశ్రీ నిధుల ఖర్చుపై ఆడిట్ నిర్వహించాలి

(5వ పేజీ తరువాయి )

గమనార్హం. కేవలం అధికారులతో మాత్రమే సమావేశం జరగడం, పలు సూచనలతోనే సమావేశం ముగియడంతో ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎమ్మెల్యేలకు ఆసుపత్రిలో అందని సేవలు, మొరపెట్టుకునే ఇతర సమస్యలపై చర్చించేవారే కరువయ్యారు. అసలు హెచ్‌డీఎస్ మీటింగ్ అనేది ఏర్పాటు చేయకుండా ఇన్నాళ్లు కాగితాలకే పరిమితం చేశారు. తీరా గురువారం హెచ్‌డీఎస్ మీటింగ్ ఏర్పాటు చేస్తే ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంపై విస్మయానికి గురి చేస్తోంది.

## మత్తు పదార్థాల అలవాట్లు మాన్పించేలా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాలకు బానిసలైన వారి అలవాట్లు మానిపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి, కల్తీకల్లు వంటి మత్తుపదార్థాలు తాగే వారి అలవాటు మానిపించడానికి ఎన్‌జీవోలు, వైద్యఆరోగ్యశాఖ సహకారంతో వారిని ఆ అలవాటు నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులందరూ పూర్తి సహకారంతో జిల్లాను డ్రగ్‌రహిత జిల్లాగా చేయాలని కోరారు. అనంతరం ఎస్పీ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ ఎన్‌డీపీఎస్ చట్టం అమలుచేసేటప్పుడు సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చ ట్టంలోని నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని డ్రగ్స్ భారిన పడిన వ్యక్తులను వారి ప్రవర్తన, శారీరక లక్షణాలుబట్టి గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో, డీ అడిక్షన్ సెంటర్‌లో చేర్పించి అదేవిధంగా కుటుంబసభ్యుల సహకారంతో వారిని చైతన్య పరిచి ఆ అలవాటు నుండి బయటపడేలా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంత్‌రావు, డీఈవో రాజు, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, డీడబ్ల్యువో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట సేవా పతకాలకు ముగ్గురు హోంగార్డుల ఎంపిక



ఉత్కృష్ట పతకానికి ఎంపికైన మారుతి, వసంత్


అతి ఉత్కృష్ట పతకానికి ఎంపికైన మల్లికార్జున్

కామారెడ్డిటౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉత్కృష్ట సేవా పతకాలకు జిల్లా నుంచి ముగ్గురు హోంగార్డులు ఎంపికైనట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. విలువైన ప్రాణాలను కాపాడి జిల్లా నుంచి మొదటిసారి 2 ఉత్కృష్ట, 1 అతి ఉత్కృష్ట సేవ పతకాలు ఎంపికయ్యారని అన్నారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా చెరువులోకి దూకి సుమారు చెరువు మధ్యలోకి వెల్లి ఆత్మహత్యప్రయత్నం చేసిన మహిళను సురక్షితంగా రక్షించిన పిట్లం బ్లూకోర్టు హోంగార్డు మారుతి, కామారెడ్డి రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యయత్నం చేసిన మహిళను సమయస్ఫూర్తితో కాపాడిన హోంగార్డు వసంత్‌లు ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా నిబద్ధతతో 31 సంవత్సరాలుగా పోలీసుశాఖలో ఉత్తమ సేవలందిస్తున్న ప్రస్తుతం స్పెషల్‌బ్రాంచ్ విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ అతి ఉత్కృష్ట సేవ పతకానికి ఎంపికైనట్లు తెలిపారు.

## ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా ప్యాలాల రాములు

ఎల్లారెడ్డి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ప్యాలాల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు బట్టు విఠల్ తెలిపారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్లో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కుడుముల సత్యనారాయణ, అధ్యక్షుడిగా ప్యాలాల రాములు, కార్య నిర్వాహక అధ్యక్షులుగా దుద్దుల సాయిరాం, ఉపాధ్యక్షులుగా నీల సిద్ధి రాములు, జక్కుల అశోక్, బాలయ్య, భాస్కర్ ,ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి గా గోనె శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా కాశీరాం లక్ష్మయ్య ,చంద్రబాబు, దత్తు, రవీందర్, కాశీరాం, కోశాధికారిగా మర్రి సూర్యప్రకాష్ కార్యవర్గ సభ్యులుగా కేబి రాజు, పాండు, గంగాధర్ సాయిబాబా రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా యువజన కమిటీ అధ్యక్షుడిగా కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు జనుముల పోశయ్య, బత్తుల రాములు, నీల రవి, రమేష్, ప్రధాన కార్యదర్శిగా కంచు మల్లె మహేందర్, సంయుక్త కార్యదర్శులుగా చింతల రమేష్, విఠల్ అంజయ్య, సాయిలు, నాగరాజు, లచ్చయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు పాల్గొన్నారు.


ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఇదే..